క్లుప్తంగా...

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి


బహుమతులు పొందిన విద్యార్థులతో పుష్ప

రాజేంద్రనగర్: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అత్తాపూర్ శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపల్ పుష్ప తెలిపారు. పాఠశాల విద్యార్థులు జాతీయ సెకండ్ లెవల్ ఒలింపియాడ్ ఫలితాల్లో మరోసారి సత్తా చాటారు. ఉత్తమ ఫలితాలు సాధించిన 68 మంది విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఐఎన్‌టీఎస్‌వో ఫలితాల్లో 1,3,4,5వ బహుమతులు, 27 బంగారు పతకాలు, 37 కన్సోలేషన్ బహుమతులు, 57 మెరిట్ సర్టిఫికెట్లు వచ్చాయన్నారు.

విద్యార్థులకు పోటీలు



బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాళీకానగర్‌లో శ్రీ సరస్వతీ విద్యా పీఠం ప్రాంత సేవా విభాగం ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

శంషాబాద్: పట్టణంలోని వైఎస్‌ఆర్ గార్డెన్‌లో ఆదివారం(నేడు) జరిగే బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ బండిగోపాల్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు. రాజేంద్రనగర్ నియోకవర్గ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ తిరుగులేని శక్తిగా ఎదుగుతోందన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి


నృత్యం చేస్తున్న విద్యార్థులు

రాజేంద్రనగర్: విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలని శ్రీ విద్యానికేతన్ ప్రిన్సిపల్ బి.లక్ష్మణ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని శ్రీ విద్యానికేతన్ స్కూల్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా చిన్నారుల సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు అన్ని రంగాలలో ఆసక్తి చూపుతూ అన్ని రంగాల్లో రాణించాలన్నారు. నాగలక్ష్మి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

మణికొండ: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తిని టిప్పర్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని జరిగింది. ఎస్సై మురళి తెలిపిన వివరాల ప్రకారం.. గంధంగూడలోని గ్రీన్‌ఫాం కాలనీలో ఉంటున్న వడ్ల అనిల్‌కుమార్ (39) ఇంటీరియర్ వర్క్ చేస్తుంటాడు. అనీల్‌కు ఆరు నెలల క్రితమే వివాహమైంది. శనివారం రాపిడో బైక్‌పై కోకాపేటలోని మైహోం తక్షయలో జరుగుతున్న పని వద్దకు వెళ్తున్నాడు. నార్సింగి ఎన్‌సీసీ అర్బన్ సర్కిల్ వద్దకు రాగానే వేగంగా వచ్చిన టిప్పర్ వీరు వెళ్తున్న బైక్‌ను ఢీకొట్టి అతని పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య నలిని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

టీబీ వ్యాధి నివారణపై అవగాహన

గోల్కొండ: టీబీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేసే వరకు ఈ వ్యాధి లక్షణాలు తెలుసుకోలేమని గోల్కొండ ఏరియా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మజహర్ ఉల్లా అన్నారు. శనివారం గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో యూ సెడ్ ఇండియా, కేహెచ్ సిటీ సంయుక్త ఆధ్వర్యంలో దీనిపై అవగాహన సదస్సు జరిగింది. డాక్టర్ మజహర్ ఉల్లా మాట్లాడుతూ.. ఏరియా ఆస్పత్రిలో ప్రత్యేక టీబీ విభాగం ఉందని, అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం అయిన వారికి ఇంటి వద్దకే మందులు అందిస్తామన్నారు. యూసెడ్ ఇండియా డైరెక్టర్ అమ్రిత గోస్వామి, టీబీ అలెర్ట్ ఇండియా సీఈఓ వికాస్ పానిబట్ల, టీబీ అలెర్ట్ ఇండియా స్టేట్ కో ఆర్డినేటర్ రమేష్ దాసరి, టీబీ అలెర్ట్ ఇండియా కంట్రీ డైరెక్టర్ నటాషా భరోస్, గోల్కొండ ఏరియా ఆస్పత్రి ఆర్‌ఎంఓ ఖాషా రవూఫ్ ఉద్దీన్ ఉన్నారు.

వాళ్లకు చెంప పెట్టులా కేసీఆర్ పాలన

- రూ.వంద కోట్లతో గండిపేట అభివృద్ధి..
- ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ రంజిత్‌రెడ్డి

మణికొండ: తెలంగాణ రాష్ట్రం వస్తే దివాలా తీస్తుందని, మంచి పాలకులు లేరని, అంధకారం అవుతుందని అన్న వాళ్లకు చెంప పెట్టులా సీఎం కేసీఆర్ పాలన ఉందని చేవేళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు బి. శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశ పట్టిన సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని, అనేక రాష్ట్రాల్లో వాటిని అమలు చేసుకుంటున్నారన్నారు. అలాంటి నాయకుడు దేశానికి అవసరమని, మన ప్రభుత్వ పథకాలను ఇంటింటికి తీసుకుని వెళ్లి నాయకులు, కార్యకర్తలు వివరించాలన్నారు. మంత్రి కేటీఆర్ పనితీరుతో రూ. 50 వేల కోట్లు ఉన్న ఐటీ రంగ ఎగుమతులు ప్రస్తుతం రూ. 2 లక్షల కోట్లకు చేరుకున్నాయన్నారు. దాంతో లక్షలాది మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయన్నారు. ప్రపంచానికే కరోనా వ్యాక్సిన్‌ను అందించిన ఘనత మన హైదరాబాదే అన్నారు.


హాజరైన కార్యకర్తలు

◆ గండిపేటను టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయమని పార్లమెంట్‌లో అడిగినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగానే పనులు చేయిస్తున్నారన్నారు. ఇప్పటికే రూ. 35 కోట్ల పనులు పూర్తయ్యాయని, రాబోయే రోజుల్లో చెరువు చుట్టూ సైక్లింగ్ ట్రాక్, పర్యాటకులను ఆకర్షించేలా అనేక ప్రాజెక్టులు రాబోతున్నాయని ఎంపీ అన్నారు. అలకాపూర్ టౌన్‌షిప్ రేడియల్ రోడ్ల కనెక్టివిటీ రోడ్డుకు కంటోన్మెంట్ వారిని స్థలం ఇవ్వాలని కోరామని, వారికి ప్రత్నామ్నాయ స్థలం ఇచ్చి దాన్ని తీసుకుని రోడ్డు ఏర్పాటు చేస్తామన్నారు. ఇప్పటికే రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఐదు కొత్త రిజర్వాయర్‌లు నిర్మిస్తున్నారని, వాటి నుంచి రాబోయే రోజుల్లో 150 కాలనీలకు నీరు సరఫరా చేస్తారన్నారు. ఔటర్ రింగ్ రోడ్డుకు కనెక్టివిటీ రోడ్ల నిర్మాణాల గురించి త్వరలోనే అధికారులతో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, మల్లేశ్, వసంత రావు, శైలజ, లావణ్య, బి.కావ్య, రూపారెడ్డి, బషీర్, జయరాజ్, లత, ధన్‌రాజ్, సీతారాం, శ్రావణ్‌కుమార్, దిలిప్‌కుమార్ పాల్గొన్నారు.

అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యం


రంజాన్ తోఫా పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్

రాజేంద్రనగర్: బీఆర్‌ఎస్ హయాంలో అన్ని వర్గాల పండగలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నారని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ పేర్కొన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని దుర్గానగర్ జామా మసీదు కుతుబ్షాహి వద్ద శనివారం ముస్లింలకు రంజాన్ కానుకలను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు.
ప్రజలంతా పండుగలను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కానుకలను అందజేస్తున్నారన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వం తరఫున పంపిణీ చేస్తున్న రంజాన్ తోఫాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్‌గౌడ్, రఘుయాదవ్, సరికొండ వెంకటేష్, జీవన్‌గౌడ్, అతుల్లా, నిసర్ పాల్గొన్నారు.

బలగం సినిమా వీక్షించిన ఎమ్మెల్యే..
బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 20వ డివిజన్‌లో కాళీమందిర్ ప్రభుత్వ పాఠశాలలో బలగం సినిమాను ప్రదర్శించారు. కార్పొరేటర్ సాగర్ గౌడ్ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని భారీ తెరను ఏర్పాటు చేసి బలగం చిత్రాన్ని ప్రదర్శించారు. ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు సురేష్‌గౌడ్, సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, గోపాల్‌ముదిరాజ, నాగరాజు, సాయిబాబా పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు..
శంషాబాద్: అయ్యప్ప జన్మదినం సందర్భంగా పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో శుహాపడి పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం అభిషేకం, గణపతి హోమం, మహాపడిపూజ, అన్న ప్రసాద కార్యక్రమాల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు మంచివైపు బాటలు వేయిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మ, వైస్ చైర్మన్ బండిగోపాల్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆర్. గణేష్‌గుప్తా, కౌన్సిలర్లు అజయ్, మేకల వెంకటేష్, కుమార్ పాల్గొన్నారు.


ప్రజలతో కలిసి సినిమా చూస్తూ..

ఇఫ్తార్ విందులో ..
బండ్లగూడ: పండుగలను ప్రశాంతమైన వాతావరణం ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ సయ్యద్ ఆసియాఖాజా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ మహేందర్‌గౌడ్, కార్పొరేషన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, కార్పొరేటర్ అస్లాంబిన్, సీనియర్ నాయకులు పాపయ్య యాద్, గోపాల్‌ముదిరాజ్, నాగరాజు, రజాక్, సాయిబాబా పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ అందజేత..
మణికొండ: పేదలను ఆదుకోవటంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు వరసలో ఉంటారని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ, మంచిరేవులకు చెందిన ఎస్. అశోక్‌కు మంజూరైన రూ. 60వేల సీఎం సహాయ నిధి చెక్కును అందజేసి మాట్లాడారు. పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎం. ప్రవీణ్‌యాదవ్, శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ పొన్న రమేష్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న స్థానికులు

రాజేంద్రనగర్: ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ నాయకులు శ్రీధర్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ భారతీయ జనతా యువమోర్చా అసెంబ్లీ కన్వీనర్ సూరెడ్డి వినయ్‌రెడ్డి ఆధ్వర్యంలో బుద్వేల్‌లో శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకునేందుకు ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలన్నారు. తమ శరీరంలో ఉన్న సమస్యలను గుర్తించి మెరుగైన వైద్యం పొందాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యాలపై జాగ్రత్త వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రైవేటు వేల రూపాయల ఖర్చుతో జరిగే పరీక్షలను బీజేవైఎం ఆధ్వర్యంలో ఉచితంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాకేష్‌గౌడ్, మల్లారెడ్డి, కొమురయ్య, మల్లేష్, బొక్క బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, విజయ్‌కుమార్, మణికంఠ, మూల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

దళితరత్న అవార్డుల అందజేత



మణికొండ: బాబా సాహెబ్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దళిత జాతి మేలుకు కృషి చేసిన వారికి రవీంద్రభారతిలో దళితరత్న అవార్డులను అందజేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు డి. ప్రవీణ్, మణికొండ మున్సిపాలిటీ పరిధిలో యాలాల కిరణ్, మహేశ్వరం బాబురావు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి తమకు అవార్డు ప్రదానం చేయడం గర్వకారణమన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

అబిడ్స్: అగ్నిమాపక వారోత్సవాల అవగాహన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఫైర్ సర్వీసెస్ డీజీ.నాగిరెడ్డి, ఫైర్‌సేఫ్టీ ఇంటిగ్రేటర్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణమోహన్, ఉపాధ్యక్షుడు ఆర్.అంకిరెడ్డి ఈ పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. ఫైర్‌సేఫ్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, విద్యా సంస్థల్లో, మాల్స్, సినిమా థియేటర్‌లు, వాణిజ్య సముదాయాల వద్ద అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ఫైర్‌సేఫ్టీపై అందరికీ అవగాహన కలిగే విధంగా కృషి చేస్తామని వారు తెలిపారు.

బీజేపీకి ప్రజల ఆదరణ

గోల్కొండ: తెలంగాణలో బీజేపీకి ప్రజల ఆదరణ మెండుగా ఉందని బీజేపీ రాష్ట్ర నాయకుడు దేవర శ్రీనివాస్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పాలించే హక్కును కోల్పోయిందని, స్వయంగా రాష్ట్ర మంత్రులు, ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ సభ్యులే అవినీతి కుంభకోణాల్లో కూరుకుపోయారన్నారు. మంత్రులను చూసి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి బంధు వులు సైతం ప్రజాధనాన్ని లూటీ చేసుకుంటున్నారన్నారు. ప్రభు పూజారి, యాదగిరి ఉన్నారు.

ధరల పెంపుతో మోయలేని భారం

రాజేంద్రనగర్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను పెంచుతూ ప్రజలపై మోయలేని భారాన్ని మోపుతున్నాయని సీపీఎం పార్టీ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జి.ఎం.కురుమయ్య ఆరోపించారు. అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని డీవైఎఫ్ఐ, ఎస్‌ఎఫ్ఐ, మహిళా సంఘాల ఆధ్వర్యంలో శనివారం బైక్ ర్యాలీ నిర్వహించారు. వెంకటేశ్వర కాలనీ నుంచి శ్రీరామ్‌నగర్, నేతాజీనగర్ తదితర బస్తీలలో తిరుగుతూ రాజ్యాంగాన్ని రక్షించుకుందాం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన కురుమయ్య మాట్లాడారు. యువతి యువకులు అంబేడ్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో భారతదేశం ఇబ్బందికర పరిస్థితిలో ఉందని అలాగే తెలంగాణ రాష్ట్రానికి ముప్పు పొంచి ఉందన్నారు. ఎనిమిదేళ్ల మోదీ పాలనలో అభివృద్ధి జరగకపోగా నోట్ల రద్దు, జీఎస్టీ వల్ల ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను మానుకోవాలన్నారు. రాఘవేందర్, బాలకృష్ణ, సూర్య, మధు, చరణ్, బి.రాకేష్, ఆనంద్, బంటి, మోగులయ్య, నాగయ్య, అనసూయ, అనిత, సమిత, లక్ష్మి, జయమ్మ, దేవకుమారి పాల్గొన్నారు.


బైక్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

దశల వారీగా సమస్యల పరిష్కారం


రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్

రాజేంద్రనగర్: ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నామని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీశంకర్ వెల్లడించారు. అత్తాపూర్‌లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను శనివారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. బస్తీ ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపాలు లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అత్తాపూర్ ఇందిరానగర్ గ్రౌండ్ నుంచి రాంబాగ్‌కు వెళ్లే రహదారి వరకు వీలైనంత తొందరలో పనులు పూర్తి చేయాలని జీహెచ్‌ఎంసీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నర్సింహమూర్తి, చిన్న, వర్క్ ఇన్‌స్పెక్టర్ వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కష్టపడి పని చేసేవారికి మజ్లిస్ పార్టీలో గుర్తింపు


మజ్లిస్ కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: మజ్లిస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఉంటుందని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ అన్నారు. శనివారం ఆయన టోలిచౌకి మేరాజ్ కాలనీలోని తన కార్యాలయంలో మజ్లిస్ కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేవలం పార్టీ గుర్తు పెట్టుకుని పార్టీ కోసం పని చేయని వారికి పార్టీలో చోటులేదన్నారు. మజ్లిస్ క్రమశిక్షణకు గల పార్టీ అని అన్నారు. మజ్లిస్ కార్యకర్తలు పార్టీకి పట్టుగొమ్మలు లాంటివారని, వారి వల్లే పార్టీకి మనుగడ ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మజ్లిస్ నాయకులు అహ్మద్‌బిన్ మోసిన్ బాకుల్కా, సయ్యద్ జబ్బార్, సయ్యద్ రఫత్ హుస్సేన్ తదితరులున్నారు.

అత్తాపూర్‌లో 'పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికీ బీజేపీ'

రాజేంద్రనగర్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాటల గారడితో పబ్బం గడుపుతున్నారని రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యదర్శి శ్రీధర్, చేవేళ్ల పార్లమెంట్ బీజేపీ ఇన్‌చార్జి నారగూడెం మల్లారెడ్డి అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సులిగే వెంకటేష్ ఆధ్వర్యంలో అత్తాపూర్ డివిజన్‌లో పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికి బీజేపీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ బీసీల పట్ల అవలంభిస్తున్న వైఖరిని ప్రజలకు తెలిపేందుకు ఇంటింటికి తిరుగుతూ తెలియజేస్తున్నామన్నారు. ఏ ఇంటికి వెళ్లిన ప్రజలు కేసీఆర్‌పై ఆగ్రహంతో ఉన్నారని వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీశంకర్, జిల్లా అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్, కాడెం సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.వాసు, నేరుట్ల జగన్, విజయ్‌కుమార్, రాజుపైల్వాన్, వెంకట్‌రెడ్డి, విశాల్‌ఠకూర్, బాలకృష్ణ, ఉమా పాల్గొన్నారు.


కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

విద్యార్థులు అంబేడ్కర్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

చార్మినార్: స్వతంత్ర భారతేశ పాలనా వ్యవస్థకు ప్రాణం పోసిన దార్శనికుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ఉస్మానియా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు ఆచార్య పార్థసారథి అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల పరిపాలన, రాజనీతి శాస్త్ర విభాగాల సంయుక్తాధ్వర్యంలో జరిగిన మహనీయుల జయంతి సభలో ఆచార్య పార్థసారథి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిరావు పూలే, అంబేడ్కర్‌ల జీవితాల్లోని విలువలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. బహుభాషల్లో పండితుడైన అంబేడ్కర్ అపారమైన తన మేధస్సుతో సమాజానికి ప్రామాణికమైన తాత్విక భూమికను అందించాడన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి బాలాచారి, సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.బాల భాస్కర్, డాక్టర్ శంకర్ కుమార్, డాక్టర్ యాదయ్య, డాక్టర్ రత్న ప్రభాకర్, డాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దళితరత్న అవార్డు గ్రహీతకు అభినందనలు

చార్మినార్: తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఐక్య వేదిక గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బుంగ అనీల్‌కుమార్ దళితరత్న అవార్డును అందుకున్న సందర్భంగా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బుంగ శివకుమార్ ఆయనను అభినందించారు. డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ జయంత్యుత్సవాలను పురస్కరించుకొని నగరంలోని రవీంద్రభారతిలో జరిగిన అవార్డుల ప్రదాన కార్యక్రమంలో ఆయనకు ఈ దళితరత్న అవార్డు లభించిందని బుంగ శివకుమార్ తెలిపారు.

సన్మానం

జియాగూడ: లయన్స్ క్లబ్ ద్వారా ఎన్నో ఉచిత సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిన లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్ చైర్మన్, డిస్ట్రిక్ గవర్నర్ లయన్ కమల్ కిశోర్ అగర్వాల్ సేవలు ప్రశంసనీయమని హైదరాబాద్ రాయల్ అధ్యక్షుడు లయన్ వాయిల శ్రీనివాస్‌రావు అన్నారు. ఈ మేరకు శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ రాయల్‌లో లయన్ కమల్ కిశోర్ అగర్వాల్‌ను రాయల్ ప్రతినిధులు ఘనంగా సన్మానించి సత్కరించారు. లయన్ వాయిల శ్రీనివాసరావు, సెక్రటరీ లయన్ ఆకుల రవీందర్‌రావు మాట్లాడుతూ.. కమల్‌కిశోర్ అగర్వాల్, ఉచితంగా కంటి పరీక్షలు, నిరుపేదలకు వస్త్రదానం, అన్నదానం వంటి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారన్నారు. లయన్ వనిత అగర్వాల్, సయిరామ్‌రాజు, గవర్నర్ రేసు మల్లారెడ్డి, వీడీజీ. లయన్ రాజేంద్రప్రసాద్, అధ్యక్షుడు ఉమాపేరి నోడర్, ఉపాధ్యక్షులు నాగేశ్వర్‌రావు, కార్యదర్శి రవీందర్‌రావు పాల్గొన్నారు.

కల్తీ చేస్తున్న పరిశ్రమలపై కొరడా


తనిఖీలు చేస్తున్న డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి, జ్యోతిర్మయి

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ సర్కిల్ పరిధి కాటేదాన్, గగన్‌పహాడ్ పారిశ్రామికవాడల్లోని 21 కంపెనీల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు, రాజేంద్రనగర్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం తనిఖీలు చేపట్టారు. బిస్కెట్లు, అల్లం పేస్ట్, చాక్లెట్లు తదితర తినుబండారాలు తయారు చేస్తున్న ఈ పరిశ్రమల్లో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. రాజేంద్రనగర్ డివిజన్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి, నల్గొండ జోన్ ఫుడ్ సేఫ్టీ అధికారిణి జ్యోతిర్మయి ఆధ్వర్యంలో ఐదు బృందాలు తనిఖీలు నిర్వహించాయి. 20 పరిశ్రమల నుంచి ప్యాకింగ్‌కు సిద్ధంగా ఉన్న ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుని ల్యాబ్ టెస్టుల కోసం పంపించారు. కాటేదాన్‌లో ఎలాంటి అనుమతులు లేకుండా రసాయనాలను వాడుతూ చేపడుతున్న అల్లం వెల్లుల్లి పేస్ట్ కంపెనీని సీజ్ చేశారు. జగదీశ్వర్‌రెడ్డి, జ్యోతిర్మయి మాట్లాడుతూ.. తినుబండారాల్లో రసాయనాలు, ఇతర హానికారక పదార్థాలు కలుపుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరూ ఫుడ్ సేఫ్టీ నిబంధనలను పాటించాలని సూచించారు. అనుమానం ఉన్న కంపెనీలకు చెందిన ఉత్పత్తులను ల్యాబ్‌కు పంపిస్తున్నామని, నివేదిక ఆధారంగా చర్యలు చేపడతామన్నారు. ఎక్కడైనా అక్రమ తినుబండారాలు తయారు చేసే కంపెనీలు ఉంటే తమకు సమాచారం ఇవ్వాలన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం


పనులను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

గోల్కొండ: తన ఎంపీ లాడ్ నిధులతో కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేశానని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన గుడిమల్కాపూర్ డివిజన్‌లోని కల్యాణ్‌నగర్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కేవలం కేంద్ర ప్రభుత్వం మీద ఆరోపణలు చేయడం తప్పా ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనపై ఏ మాత్రం శ్రద్ధ కనబర్చడం లేదన్నారు. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయల నిధులు అందుతున్నాయని, అయితే బీఆర్‌ఎస్ ప్రభుత్వం మాత్రం వాటిని రాష్ట్ర నిధులంటూ గొప్పలు చెప్పుకుంటుందన్నారు. ప్రజల సొమ్మును ఇష్టారాజ్యంగా దోచుకుంటున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని మరిచిందన్నారు. రాష్ట్ర ప్రజలు ఏ మాత్రం నిజంలేని ప్రకటనలతో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని బదానం చేసే ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. రైతులకు, పేద బడుగు వర్గాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహాయం అందుతుందని ఆయన అన్నారు. సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌రావు, బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర వంశీ, నామా యాదగిరి తదితరులున్నారు.

ఉదయ్‌కుమార్‌కు సత్కారం

గౌలిపురా: గౌలిపురా డివిజన్‌లోని ఆలే నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో మిత్రా క్లబ్ వ్యాయామశాల అసోసియేషన్ సభ్యుడు పసుపుల శైలేందర్‌యాదవ్ ఆధ్వర్యంలో బాక్సింగ్ ఫెడరేషన్ ఇండియాలో తెలంగాణ నుంచి మొట్టమొదటిసారిగా రిఫ్రీగా ఎన్నికైన ఉదయ్‌కుమార్‌ను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జానకీరాం, సూరి, కృష్ణారావు, గౌరీశంకర్, రవి, బాలాజీ, మారుతిరావు, కల్యాణ రాముడు, దుర్గారాజ్, జమాల్‌పూర్ అశోక్, యాదయ్య, లక్ష్మణ్, సదానంద్, బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.